మర్లపెల్లిలో వైద్య శిబిరం

బోథ్, ఆగస్టు 6 : మర్లపెల్లి గ్రామంలో సానాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడు నవీన్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. శిబిరానికి వచ్చిన వారికి డాక్టర్ పరీక్షలు చేశారు. జ్వరాలతో బాధపడుతున్న వారి నుంచి రక్తపూతలు సేకరించారు. అవసరమైన వారికి మందులు అందజేశారు. కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీ సౌజన్య, హెల్త్ అసిస్టెంట్ రాథోడ్ గోవింద్, ఏఎన్‌ఎం సునంద, ఆశ కార్యకర్తలు, పంచాయతీ కార్యదర్శి, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు సదాశివ మాస్టారు వర్ధంతి

భీంపూర్, ఆగస్టు 6 : ఆదిలాబాద్ జడ్పీ సమావేశ మందిరంలో బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు బహుభాషా వేత్త, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత సామల సదాశివ మాస్టారు 13వ వర్ధంతి సభ నిర్వహించనున్నట్లు ఆర్ట్ అండ్ లిటరీ ఫోరం(ఆల్పా) ప్రతినిధి మధుసూదన్ రావు తెలిపారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ రాజర్షిషా హాజరవుతున్నందున ఉమ్మడి జిల్లాలోని కవులు, కళాకారులు, రచయితలు, సాహిత్య అభిమానులు పాల్గొనాలని కోరారు.

ఎంపీడీవో కార్యాలయం తనిఖీ

బోథ్, ఆగస్టు 6 : బోథ్ ఎంపీడీవో కార్యాలయాన్ని మంగళవారం జిల్లా పంచాయతీ అధికారి శ్రీలత తనిఖీ చేశారు. ప్రజాపాలన దరఖాస్తుల వివరాల ఆన్‌లైన్ ప్రక్రియ వివరాలు అడిగి తెలుసుకున్నారు. రికార్డులను పరిశీలించారు. స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం తీరును ఎంపీడీవో జీవన్ రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం కార్యాలయ ఆవరణలో పరిసరాల పరిశుభ్రత కార్యక్రమ తీరును పరిశీలించారు. ఆమె వెంట ఎంపీడీవో జీవన్ రెడ్డి, సిబ్బంది ఉన్నారు.

విద్య వైద్యానిక తరగతులు

ఎదులాపురం, ఆగస్టు 6 : ఆదిలాబాద్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థులకు విద్యా వైద్యానిక తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు సాయికుమార్ మాట్లాడుతూ మూఢ నమ్మకాలు నమ్మవద్దన్నారు. ప్రస్తుతం నడుస్తున్న సాంకేతిక కూడిన విద్య ఎంతో అవసరం ఉందన్నారు. ప్రభుత్వ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం ప్రారంభించాలన్నారు. పెరిగిన ధరలకు అనుకూలంగా మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచి విడుదల చేయాల ని, గురుకులాలకు, వసతి గృహాలకు సొంత భవనాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి అశోక్, అరుణ్, సురేశ్, రవి పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా నా యొక్క క్లైంట్ అనగా శ్రీమతి గడ్డె లక్ష్మి, భర్త: గడ్డె లింబాద్రి, నివాసము: నిర్మల్ టౌన్, జిల్లా: నిర్మల్ గారి యొక్క ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్ 4219/2025, తేది: 27-09-2005 ఎక్కడో పోయినది. ఇట్టి డాక్యుమెంట్ ఎవరికీ అయిన దొరికినచో ఈ క్రింది అడ్రస్ నందు 7 రోజులలో ఇవ్వగలరని తెలియజేయుచున్నాము. ఇచ్చిన వారికి తగిన పారితోషకం ఇవ్వబడును.

సం/- దోమకొండ రాజశేఖర్, అడ్వకేట్
నిర్మల్, సెల్: 7386416668

ఎదులాపురం: నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బోథ్: నివాళుర్పిస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి

ఉట్నూర్: ఐటీడీఏలో ..

ఖానాపూర్‌లో..

జయశంకర్ సార్‌కు నివాళి

- ఊరూరా మహనీయుడి జయంతి
- వేడుకల్లో పాల్గొన్న నాయకులు, అధికారులు

ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాల వ్యాప్తంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని మంగళవారం ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీలు, అధికారులు, ప్రజా ప్రతినిధులు నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తొలి, మలి దశ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో ఆయన సేవలు మరువలేనివని కొనియాడారు.

ఎదులాపురం, ఆగస్టు 6 : ఆదిలాబాద్‌లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మెట్టు ప్రహ్లాద్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆర్ట్స్, కామర్స్‌లో ప్రిన్సిపాల్ డాక్టర్ అతిక్ బేగం, ఎమ్మెల్యే పాయల్ శంకర్, తుడుందెబ్బ రాష్ట్ర కార్యనిర్వహణ అధ్యక్షుడు గోడం గణేశ్, తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి, విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఆరు దశాబ్దాలపాటు తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకతను చాటిచెప్పిన గొప్ప మహనీయుడని కొనియాడారు.

జైనథ్, ఆగస్టు 6: జైనథ్‌లోని ఎంపీడీవో కార్యాలయంలో పర్యవేక్షకులు లంక నర్సింగ్‌రావ్, సీనియర్ అసిస్టెంట్ సుధీర్ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ అజయ్, సిబ్బంది పాల్గొన్నారు.

తాంసి, ఆగస్టు 6 : మండల కేంద్రంతో పాటు పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ లక్ష్మి, ఎంఈవో శ్రీకాంత్, జూనియర్ అసిస్టెంట్ రాఘవేంద్ర, రికార్డ్ అసిస్టెంట్ స్వాగత్, నాయకులు లక్ష్మణ్, సిబ్బంది పాల్గొన్నారు.

బోథ్, ఆగస్టు 6 : బోథ్‌లోని అంబేద్కర్ కూడలి వద్ద విశ్వకర్మ విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు, వ్యవసాయ మార్కెట్ ఆవరణలో కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో విశ్వకర్మ విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మెడిచేల్మ ప్రవీణ్, మండల మాజీ అధ్యక్షుడు రమేశ్, వివిధ పార్టీల నాయకులు, పిప్పల్‌ధరి మాజీ సర్పంచ్ శ్రీధర్, వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి విఠల్ పాల్గొన్నారు.

ఇచ్చోడ(సిరికొండ), ఆగస్టు 6: సిరికొండలోని ఎంపీడీవో కార్యాలయంలో, ఇచ్చోడ ప్రభుత్వ పాఠశాలలో జయశంకర్ సార్ జయంతి నిర్వహించారు. కార్యక్రమంలో సిరికొండ ఎంపీవో సంతోష్, కంప్యూటర్ ఆపరేటర్ రాజేందర్, గోపాల్, కళాశాల ప్రిన్సిపాల్ శంకర్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉట్నూర్, ఆగస్టు 6 : ఉట్నూర్ ఐటీడీఏలో నిర్వహించిన కార్యక్రమంలో ఏపీవో వసంత్‌రావు, ఎగ్జిక్యూటివ్ ఇంజినీరింగ్ రాథోడ్ భీంరావ్, ఐటీడీఏ మేనేజర్ లింగు, డీపీవో ప్రవీణ్ పాల్గొన్నారు.

ఉట్నూర్, ఆగస్టు 6 : ఉట్నూర్‌లో మాల సంఘం అధ్యక్షుడు బొంకంటి సుభాష్, బండి విజయ్, రాథోడ్ అన్వేశ్, ప్రజ్ఞాశీల్, సుశీల్, రాజ్ కుమార్, యువ నాయకులు పాల్గొన్నారు.

ఇంద్రవెల్లి, ఆగస్టు 6: ఇంద్రవెల్లి గ్రామ పంచాయతీ, గ్రంథాలయం కార్యాలయాల్లో ఎంపీడీవో భాస్కర్, సిబ్బంది ప్రొఫెసర్ జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఈవో సంజీవరావ్, మాజీ వైస్ ఎంపీపీ పడ్వాల్ గోపాల్‌సింగ్, బిల్ కలెక్టర్ గంగారాం, నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

నార్నూర్, ఆగస్టు 6 : నార్నూర్, గాదిగూడ మండలంలో తహసీల్దార్ జాడి రాజలింగం, విజయనందం, ఎంపీడీవోలు జవహర్, రమేశ్, ఐకేపీ ఏపీఎంలు మైస రమేశ్, మాధవి, ఈజీఎస్ ఏపీవోలు జాదవ్ సురేశ్, పవార్ నితిన్, ఎంపీవో స్వప్నశీల, సిబ్బంది, నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జయశంకర్ సార్ సేవలు మరువలేనివి

నిర్మల్ అర్బన్, ఆగస్టు 6 : ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనకు ప్రొఫెసర్ జయశంకర్ సార్ చేసిన సేవలు మరువలేనివని పలువురు అన్నారు. మంగళవారం నిర్మల్‌లోని రూరల్ పోలీస్ స్టేషన్ ఎదుట గల జయశంకర్ సార్ విగ్రహానికి రాజకీయ నాయకులు, విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో అడిషనల్ ఎస్పీ సూర్యనారాయణ జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఏవో యోనుస్ అలీ, ఎస్సీ ఇన్స్‌పెక్టర్ అశోక్, ఆర్ఐలు, ఆఫీస్ సూపరింటెండెంట్ శ్రీనివాస్,ఆర్ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నిర్మల్‌అర్బన్: నివాళులర్పిస్తున్న అదనపు కలెక్టర్ కిశోర్

- జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ కిశోర్ జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డీఆర్‌వో భుజంగ్ రావు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.
- నిర్మల్‌లో మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాలర్పించారు. అంతకుముందు నివాసంలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. నాయకులు పాల్గొన్నారు.

సోన్, ఆగస్టు 6 : సోన్‌లోని పోలీస్ స్టేషన్, సిద్ధులకుంటలోని ఉన్నత పాఠశాలలో ఎస్ఐ గోపి, ప్రధానోపాధ్యాయులు హరిశ్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

దిలావర్‌పూర్, ఆగస్టు 6: దిలావర్‌పూర్‌లో మండల ప్రత్యేకాధికారి శంకర్, ఎంపీడీవో అరుణ రాణి, ఆర్ఐ సంతోష్‌కుమార్, ఐకేపీ ఏపీఎం సులోచనరెడ్డి, ఈజీఎస్ ఏపీవో దివ్యరెడ్డి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

భైంసా, ఆగస్టు 6 : భైంసాలో ఎమ్మెల్యే రామారావు పటేల్, ఏఎస్పీ అవినాశ్ కుమార్, పట్టణ సీఐ రాజారెడ్డి, మాజీ ఎమ్మెల్యే నారాయణ రావు పటేల్, శంకర్ చంద్రే, బీసీ హక్కుల పరిరక్షణ సమితి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్ సుంకెట పోశెట్టి, తదితరులు పాల్గొన్నారు.

కుంటాల, ఆగస్టు 6: మండల పరిషత్ కార్యాలయంలో డీపీవో శ్రీనివాస్, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ తుకారాం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంఈవో ముత్యం, శాంతినికేతన్ పాఠశాలలో ప్రిన్సిపాల్ సంతోష్, విద్యార్థులు నివాళులర్పించారు.

ముథోల్, ఆగస్టు 6: ముథోల్‌లోని వ్యవసాయ పరిశోధన స్థానంలో శాస్త్రవేత్తలు విజయ్, కార్తీక్‌తో పాటు బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

బాసర, ఆగస్టు 6 : మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో ప్రొఫెసర్ జయ శంకర్‌సార్ జయంతిని నిర్వహించారు. బాసర ట్రిపుల్‌ఐటీలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

కుభీర్, ఆగస్టు 6 : మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో జయశంకర్ చిత్రపటానికి నాయకులు, అంగన్‌వాడీ టీచర్లు పూజలు చేశారు. కార్యక్రమంలో పుప్పాల పీరాజి, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

భైంసా: మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామారావు పటేల్

పెంబి: జయంతి వేడుకల్లో పాల్గొన్న నాయకులు

ఖానాపూర్ టౌన్ , ఆగస్టు 6: పట్టణంలోని తెలంగాణ చౌక్ వద్ద విశ్వబ్రాహ్మణ, స్వర్ణకారుల సంఘం ఆధ్వర్యంలో జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కడార్ల గంగనర్సయ్య, స్వర్ణకారుల సంఘం అధ్యక్షుడు కడార్ల వెంకటేశ్, తదితరులు పాల్గొన్నారు.

దస్తురాబాద్, ఆగస్టు 6 : మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయంలో, ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో తహసీల్దార్ సర్పారాజ్ నవాజ్, మండల ప్రత్యేకాధికారి రాజేశ్వర్ గౌడ్, డీటీ యాదవరావ్, ఎంపీడీవో రమేశ్, ఎంపీవో రమేశ్ రెడ్డి, కాంప్లేక్స్ హెచ్ఎం గంగాధర్, హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, సీఆర్పీ తిరుపతి, ఐఆర్పీ ఉదయ్ పాల్గొన్నారు.

పెంబి, ఆగష్టు 6: పెంబిలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సల్లా నరేందర్ రెడ్డి, నాయకులు లక్ష్మీనారాయణ, పుప్పాల నర్సయ్య, నారాయణ, గాండ్ల శంకర్ పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

నిర్మల్‌అర్బన్: చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమెల్యే మహేశ్వర్‌రెడ్డి

నిర్మల్ అర్బన్, ఆగస్టు 6: నిర్మల్ నియోజకవర్గంలోని సారంగాపూర్, దిలావర్‌పూర్, నర్సాపూర్, సోన్, నిర్మల్ రూరల్ మండల లబ్ధిదారులకు మంగళవారం పట్టణంలోని తన నివాసంలో ఎమెల్యే మహేశ్వర్ రెడ్డి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

నేరడిగొండ, ఆగస్టు 6 : నేరడిగొండ మండలం రాజురా గ్రామానికి చెందిన దయరాజ్‌కు రూ.60వేలు, బుగ్గారం గ్రామానికి చెందిన నగేశ్‌కు రూ.42వేలు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరు కాగా బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ మాజీ చైర్మన్ సాబ్లే నానక్‌సింగ్, తిరుమల్‌గౌడ్, రాథోడ్ సురేందర్, భీంరావ్, ఆకాశ్ పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ

చెక్కుల అందజేస్తున్న ఎమ్మెల్యే పాయల్ శంకర్, మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్

ఎదులాపురం, ఆగస్టు 6 : ఆదిలాబాద్ మున్సిపల్ కార్యాలయంలో ఎమ్మెల్యే పాయల్ శంకర్, మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ మంగళవారం ఆదిలాబాద్ అర్బన్ 58, మావల మండలంలోని 17 మంది లబ్ధిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. ముందుగా కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎండీ ఖమర్ అహ్మద్, అర్బన్ డిప్యూటీ తహసీల్దార్ విజయ్ కాంత్, మావల డిప్యూటీ తహసీల్దార్ అరుణ, ఆర్ఎల, కౌన్సిలర్లు రఘుపతి, పవన్‌నాయక్, ప్రవీణ్, మున్న పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

ఆదిలాబాద్ నియోజకవర్గంలోని 170 మంది లబ్ధిదారులకు క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పాయల్ శంకర్ సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు.

దరఖాస్తు చేసుకోవాలి

ఉట్నూర్, ఆగస్టు 6 : ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని గిరిజన యువతీ, యువకులకు రిలయన్స్ జియో ఇన్ఫోకామ్ లిమిటెడ్‌లో పాలిటెక్నిక్ డిప్లొమా ప్రెషర్లను నియమిస్తున్నట్లు సమగ్ర గిరిజన సంక్షేమ శాఖ ప్రాజెక్టు అధికారి ఖాష్యుగుప్తా మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు ఐటీడీఏ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని, వివరాల కోసం 9010295910, 96667448105, 9493535052 ఫోన్ నంబర్లను సంప్రదించాలని సూచించారు.

చిన్నబెల్లాల్‌లో కార్డెన్ సెర్చ్

కడెం, ఆగస్టు 6: చిన్నబెల్లాల్ గ్రామంలో మంగళవారం ఖానాపూర్ సీఐ సైదారావు ఆధ్వర్యంలో పోలీసులు కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ప్రతి ఇంట్లో సోదాలు నిర్వహించారు. సరైన అనుమతి పత్రాలు లేని 90 ద్విచక్ర వాహనాలతో పాటు, రెండు కార్లు, 3 ఆటోలు, ఒక ఐచెర్, ఒక ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కడెం ఎస్ఐ కృష్ణసాగర్‌రెడ్డి, పెంబి ఆర్ఎస్ఐ శంకర్, ఏఎస్ఐలు భీంరావ్, దేవ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక

రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులు

నిర్మల్ అర్బన్, ఆగస్టు 6 : జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జూనియర్ అథ్లెటిక్ పోటీల్లో నిర్మల్‌లోని విజయ పాఠశాలకు చెందిన రుమాన్ అలీ 100 మీటర్ల పరుగు పందెంలో మొదటి స్థానం, 400 మీటర్లలో కే లాస్య ద్వితీయ స్థానం, రాంచరణ్ 100-400 మీటర్లలో ద్వితీయ స్థానం, జావలింగ్ త్రోలో రాంచరణ్ మొదటి స్థానం దక్కించుకుని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. నేటి నుంచి హైదరాబాద్‌లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో వీరు పాల్గొంటారు.ప్రతిభ కనబర్చిన విద్యార్థులను కరస్పాండెంట్ నాగభూషణం, ప్రిన్సిపాల్ మోహన్ రెడ్డి, పాఠశాల యాజమాన్యం అభినందించారు.

అందరూ భాగస్వాములు కావాలి

నిర్మల్ అర్బన్, ఆగస్టు 6 : స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని నిర్మల్ అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అన్నారు. సోమవార్‌పేట్ బాలికల ఉన్నత పాఠశాల నుంచి ర్యాలీ తీశారు. మార్గమధ్యంలో వ్యాపారస్తులతో కలిసి మాట్లాడారు. ప్లాస్టిక్ నిరోదానికి పాటుపడాలని 120 మైక్రాన్ల కంటే తక్కువ ఉన్న ప్లాస్టిక్‌ను వాడకూడదని వివరించారు. పాఠశాలలో జయశంకర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కస్బా పాఠశాలలో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. కార్యక్రమంలో డీఈవో రవీందర్ రెడ్డి, మెప్మా పీడీ సుభాష్, ఎంఈవో శంకర్, ప్రధానోపాధ్యాయుడు పరమేశ్వర్, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

ఉత్తమ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా వినోద్ రావు

నిర్మల్ అర్బన్, ఆగస్టు 6 : నిర్మల్ ప్రధాన సెషన్ కోర్టులో పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా పని చేస్తున్న కల్వకుంట్ల వినోద్ రావు 2022, 23, 24 ఉత్తమ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా ఎన్నికయ్యారు. ఈ సంవత్సరం వరుసగా 7 కేసుల్లో నిందితులకు యావజ్జీవ కారాగార శిక్ష వేయించినందుకు మంగళవారం హైదరాబాద్‌లో డీజీపీ చేతుల మీదుగా ఉత్తమ అవార్డు స్వీకరించారు. ఉత్తమ అవార్డు అందుకున్న వినోద్ రావును పలువురు అభినందించారు.

ఎంపీడీవోకు సన్మానం

బోథ్, ఆగస్టు 6: బోథ్ ఎంపీడీవోగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన జీవన్ రెడ్డిని, బోథ్ పంచాయతీ ఈవోగా బాధ్యతలు స్వీకరించిన అంజయ్యను మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సన్మానించారు. మాజీ ఎంపీటీసీ మహేందర్, భోజన్న, నగేందర్, శేఖర్, చందు, రమేశ్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899 / 9640468899.
NT-325783-All

CHANGE OF NAME

I, **BANDIWAR SAI KRISHNA** (Old Name) S/o. **BANDIWAR ESHWAR DAS**, R/o.H.No.14-187, Kailas nagar, Adilabad, is hereby declare that hence forth beknown as **"BANDI SAI KRISHNA"** as per identification proofs, holding passport no. **K1411769** Dt.10.01.2012 to 09.01.2022, Issued at Hyderabad, hence declare.

CHANGE OF NAME

★**I Pavani Kottapalli, W/o. Krishna Kottapalli,** H.No. 9-3-100, Contractor bashti, Bellampalli, Changed my name from **PARVATALWAR ANUSAYA VANKATAYYA** to **PAVANI KOTTAPALLI.**
NTK-325413

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

సమస్యల పరిష్కారానికి కృషి

ఎదులాపురం, ఆగస్టు 6 : వార్డుల్లో సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. మంగళవారం పట్టణంలోని వార్డు నంబర్ 12 పరిధిలో గల 170 కాలనీలో పర్యటించారు. రోడ్లు, తాగునీటి సరఫరా, మిషన్ భగీరథ పైపులైన్ల గురించి కమిషనర్ ఖమర్ అహ్మద్‌ను అడిగి తెలుసుకున్నారు. రోడ్ల సమస్యలను దశాల వారీగా పరిష్కరించేల కృషి చేస్తానని తెలిపారు. ఆయన వెంట కౌన్సిలర్ పవన్ నాయక్, బీజేపీ కౌన్సిలర్ ప్రవీణ్, డీఈ తిరుపతి, నాయకులు ఉన్నారు.

నీటి ట్యాంకుల శుభ్రత

ఎదులాపురం, ఆగస్టు 6 : పరిశుభ్రతతోనే మంచి ఆరోగ్యానికి అవకాశం ఉంటుందని ఆదిలాబాద్ మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ అన్నారు. స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమం రెండో రోజు డైట్ మైదానంలో గల వాటర్ ట్యాంకులను మున్సిపల్ కార్మికులు శుభ్రం చేశారు. కమిషర్ ఖమర్ అహ్మద్‌తో కలిసి చైర్మన్ పరిశీలించారు. అలాగే శాంతినగర్ లో స్పెషల్ ఆఫీసర్, మిషన్ భగీరథ డీఈఈ రేవయ్య ఆధ్వర్యంలో శుద్ధజలంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు అజయ్, పవన్‌నాయక్, ప్రకాశ్, మున్సిపల్ అధికారులు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

మురుగు నీరు నిలువ ఉండకుండా చూసుకోవాలి

నేరడిగొండ, ఆగస్టు 6 : గ్రామంలో మురుగు నీరు నిలువ ఉండకుండా చూసుకోవాలని మండల ప్రత్యేకాధికారి రవీందర్ పంచాయతీ అధికారులకు సూచించారు. మంగళవారం బొందిడి గ్రామంలో పర్యటించారు. మురుగు కాలువలో నిలువ ఉన్న నీటిని జీపీ వర్కర్లతో తొలగించారు. ఆయన వెంట ఎంపీడీవో రజ్వీర్, ఎంపీవో లక్ష్మణ్, నాయకులు జనార్దన్, గ్రామస్తులు పాల్గొన్నారు.

పాఠశాలను తనిఖీ చేసిన తహసీల్దార్

నేరడిగొండ, ఆగస్టు 6 : వడూర్ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను మంగళవారం తహసీల్దార్ ఎంఏ కలీం తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు శాతంపై ఆరా తీశారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలని సూచించారు. అనంతరం గ్రామంలోని ఉర్దూ పాఠశాలను పరిశీలించారు. ఆయన వెంట డిప్యూటీ తహసీల్దార్ మహేశ్, ఆర్ఐ నాగారావ్, పంచాయతీ కార్యదర్శి నర్సారెడ్డి ఉన్నారు.

రోగులకు మెరుగైన సేవలు అందించాలి

నేరడిగొండ, ఆగస్టు 6 : దవాఖానకు వచ్చే రోగులకు మెరుగైన సేవలు అందించాలని అడిషనల్ డీఎంహెచ్‌వో మనోహర్ సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని పీహెచ్‌సీని తనిఖీ చేశారు. ఆశకార్యకర్తలు, వైద్య సిబ్బందితో సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు. ముందుగా రికార్డులు, మందులు పరిశీలించారు. ఆయన వెంట డాక్టర్ సద్దాం, సిబ్బంది ఉన్నారు.

జిల్లా ఉపాధ్యక్షుడిగా సిడాం జంగుదేవ్

ఉట్నూర్, ఆగస్టు 6 : ఉట్నూర్‌లో తుడుందెబ్బ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు పుర్కా బాపురావ్ అధ్యక్షతన దివంగత తుడుందెబ్బ వ్యవస్థాపక సభ్యుడు సిడాం శంభు వారసుడు సిడాం జంగుదేవ్‌ను మంగళవారం జిల్లా ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఆదివాసీ సంఘాల నాయకులు ప్రభాకర్, విషంరావు, మర్సుకోల తిరుపతి, హన్మంత్‌రావు, త్రిమూర్తి, శేషు, తదితరులు పాల్గొన్నారు.

విజయవంతం చేయాలి

ఇంద్రవెల్లి, ఆగస్టు 6: ఈ నెల 9వ తేదీన నిర్వహించే అంతర్జాతీయ ప్రపంచ ఆదివాస